ప్రజాశక్తి

సోమవారం 1 ఏప్రిల్ 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

బెంబేలెత్తిస్తున్న ఎండలు



• అమాంతం పెరిగిన ఉష్ణోగ్రతలు • ఆదివారం 39 డిగ్రీలు నమోదు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఇంకా మే నెల రానే లేదు. అప్పుడే ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. గత వారం రోజులుగా ఎండ తీవ్రతలు పెరిగాయి. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదివారం అయితే భానుడు ఉగ్ర రూపం దాల్చాడు. 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్ర నమోదైంది. మార్చి రెండో వారం నుంచే వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి. 32 డిగ్రీల నుంచి 34 డిగ్రీల మధ్యలో ఉన్న టెంపరేచర్‌లు వారం రోజుల్లో బాగా పెరిగాయి. గరిష్టంగా 37డిగ్రీల వరకు పెరుగుతూ వచ్చింది. ఆదివారం ఒక్క సారిగా పెరిగి పోయింది. రానున్న ఏడు రోజుల్లో ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. సోమవారం, మంగళవారాల్లో ఇదే తరహాలో ఎండ తీవ్రతలు పెరిగే అవకాశం ఉంది. 39 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుకానున్నాయి. సోమ, మంగళ వారాల్లో కంటే బుధవారం నుంచి ఉధృతం కానున్నాయి. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలతో పాటుగా గరిష్ట ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల నుంచి 26 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు పెరగనున్నాయి. బుధవారం నుంచి శనివారం వరకు గరిష్టంగా 40 డిగ్రీల వరకు నమోదు కావచ్చుని ఐఎండి అంచనా వేస్తోంది. ఏప్రిల్ మాసంలోనే ఇలా ఉంటే ఇక మే నెలలో ఎండ తీవ్రలు ఎలా ఉంటాయోనని స్థానికులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎండల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎండల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. సాధ్యమైనంత మేరకు ఎండకు వెళ్లకుండా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉదయం, సాయంత్రపు వేళ్లల్లో పనుల నిమిత్తం బయటకు వెళ్లాలని, సాధ్యమైనంత వరకు ఎండ సమయాల్లో బయటకు వెళ్లడం తగ్గించుకోవాలని చెబుతున్నారు.



మాట్లాడుతున్న ఎపిఎస్‌ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు అజయ్‌కుమార్

మెరుగైన పెన్షన్ సాధనకు పోరాటమే మార్గం

ఎపిఎస్‌ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-విజయవాడ

మెరుగైన పెన్షన్ సాధన కోసం పోరాటమే తప్ప మరో మార్గం లేదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఒదుకు అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఎపిఎస్‌ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం విజయవాడ ఎన్‌జిఒ అసోసియేషన్ హాలులో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎపిఎస్‌ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్‌కు న్యాయబద్ధంగా రావాల్సిన ప్రావిడెంట్ ఫండ్ సెటిల్‌మెంట్స్, ఎస్‌ఆర్‌బిఎస్, పెన్షన్ తదితర (మిగతా 6లో)


రాజకీయ చక్రబంధంలో వాలంటీర్లు

- ఒకవైపు ఎన్నికల సంఘం ఆదేశాలు
- మరోవైపు వైసిపి అభ్యర్థుల ఒత్తిడి
- 14 మంది వాలంటీర్లపై వేటు
- పెన్షన్లపై రాజకీయ దుమారం

ప్రజాశక్తి-కృష్ణా ప్రతినిధి

వాలంటీర్ వ్యవస్థ రాజకీయ చక్రబంధంలో కూరుకుపోయింది. సంక్షేమ పథకాల అమల్లో లబ్ధిదారులకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉన్న వాలంటీర్లు రాజకీయ పావులుగా మారారు. వాలంటీర్ల ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అధికార వైసిపి భావిస్తే వారిని ఎన్నికలకు దూరంగా ఉండేలా విపక్షాలు పావులు కదిపాయి. వైసిపి అగ్ర నేతలు పలు సందర్భాల్లో వాలంటీర్లు స్వచ్ఛంద సేవకులని, వారు తమ కార్యకర్తలేని బహిరంగంగానే ప్రకటించారు. అధికార పార్టీ నేతల ప్రకటనలే విపక్షాల ఆయుధంగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశాయి. దీంతో వాలంటీర్లు రాజకీయ కార్యకలాపాల లోనూ, ఎన్నికల ప్రచారాల్లోనూ పాల్గొనకూడదని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అందుకు భిన్నంగా వ్యవహరించిన వాలంటీర్లపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం విధుల నుంచి తొలగించడంతో పాటు అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరికలు జారీ చేసింది. ఎన్నికల సంఘం ఆదేశాలు ఉన్నా వైసిపి నేతలు వాలంటీర్లను ప్రచారంలో పాల్గొనాలంటూ ఒత్తిడి తీసుకొస్తున్నారు. కృష్ణాజిల్లాలో అధికార పార్టీ నేతల ఒత్తిడికి గురై ప్రచారంలో పాల్గొన్న 14 మంది వాలంటీర్లను విధుల నుంచి తొలగించారు. ఎన్నికల నేపథ్యంలో వైసిపి నాయకుల ఒత్తిడి తట్టుకోలేక వ్యక్తిగత కారణాలను చూపిస్తూ కొంతమంది రాజీనామాలు సమర్పించారు. రోజురోజుకు ఒత్తిడి సృతిమించడంతో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో చాలా మంది వాలంటీర్లు రాజీనామాకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. నిత్యం తమతో ప్రచారానికి రావాలని, జనాన్ని తేవాలని వైసిపి నేతలు తెస్తున్న ఒత్తిడి భరించలేకే వాలంటీర్లు స్వచ్ఛందంగా ఉద్యోగాలకు రాజీనామాలు చేస్తున్నారు.

చాలీచాలని జీతం అయినా సరే నిరుద్యోగంతో కుటుంబ పోషణకు, (మిగతా 6లో)



ఘనంగా ఈస్టర్ వేడుకలు

... వార్తలు లోపలి పేజీల్లో...





భారాలు మోపే విధానాలను వ్యతిరేకించండి

'మార్పు కోసం సిపిఎం పాదయాత్ర'లో బాబూరావు

వార్త 8లో

తవ్వకాలకు అడ్డుకట్ట

స్పందించిన ఉన్నతాధికారులు

'ప్రజాశక్తి' కథనాలకు స్పందన

... వార్త 5లో



రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : సోమవారం సాయంత్రం 6.34

సహార్ : మంగళవారం ఉదయం 4.48



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ సత్యనారాయణ

ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం అక్కపాలెం, వామకుంట్ల గ్రామాల్లో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నియమావళి గురించి ఎస్ఐ సత్యనారాయణ ప్రజలకు వివరించారు. ఎన్నికల సందర్భంగా గొడవలు గానీ అల్లర్లు గానీ సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా రౌడీ షీటర్లుగా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరు పార్టీ పట్ల వారికి అభిమానం మనసులోనే ఉంచుకోవాలి కానీ బయట పడి వివాదాలకు పాల్పడవద్దన్నారు ప్రశాంతమైన వాతావరణంలో గ్రామాలున్నాయని అటువంటి గ్రామాలను కలుషితం చేయవద్దని ఎస్సై సూచించారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయని, కాబట్టి ఆ సందర్భంగా ఒకరినొకరు శత్రుత్వాన్ని పెంచుకోకుండా స్నేహభావంగానే ఉండాలని విజ్ఞప్తి చేశారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - వత్సవాయి : వైసిపిలోకి ఇతర పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. పానీ, వత్సవాయి మండలం, రామచంద్రపురం గ్రామంలో టిడిపికి చెందిన 8 కుటుంబాలు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమక్షంలో వైసిపిలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరిన వారిలో పరిటాల పిచ్చయ్య, పరిటాల వెంకయ్య, రేఖల వీరబాబు, రేఖల గోపాలరావు, పత్తిపాటి వీరబాబు, పత్తిపాటి చెన్నయ్య, పెరుమళ్ళపల్లి వెంకటేశ్వర్లు, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాధితుడికి రూ.50 వేలు సాయం

ప్రజాశక్తి - విసన్నపేట : ఇటీవల చాట్రాయి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విస్సన్నపేట గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మనసు గోపీచంద్‌ను ప్రముఖ ఎన్నారై వల్లభనేని గిరి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు నేనున్నానంటూ ధైర్యం చెప్పి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. టిడిపి జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి, తెల్లదేవరపల్లి సొసైటీ మాజీ చైర్మన్ రాయల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కూటమిని ఓడించాలి

ఆంధ్రప్రదేశ్ ముస్లిం పరిరక్షణ సమితి

ప్రజాశక్తి - వీరులపాడు : రాష్ట్రంలో త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి కూటమిని ఓడించాలని ముస్లిం పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ లాల్ అహ్మద్ గౌస్ కోరారు. మతం పే రుతో దేశంలో ప్రజల మధ్య చీలికలు చేస్తున్న బిజెపి దానికి మద్దతిస్తున్న ఎన్డీఏ కూటమి పార్టీలను ఓడించాలని ఎన్టీఆర్ జిల్లా జుజ్జూరు మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ముస్లిం పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ అహ్మద్ గౌస్ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్రంలో ఏ విధమైన బలం లేని బిజెపికి, టిడిపి జనసేన ఆక్సిజన్ అందిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల్లో బిజెపి మతం పేరుతో కార్పొరేట్ రాజకీయాలు పెద్ద ఎత్తున చేసిందని అన్నారు. జీఎస్టీ పేరుతో రాష్ట్రాలకు రావలసిన ఆదాయం భారీగా కోత విధిస్తున్నారన్నారు. దేశ ప్రజల కోసం నికరంగా పనిచేసే రాజకీయ పార్టీలు, వామపక్షాలు కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిగా ఏర్పడి రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రజల వద్దకు వస్తున్నారన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వామపక్షాలు బలపరిచిన కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిరక్షణ సమితి అధ్యక్షులు సైదా షేక్ గౌస్ నాగుల్ మీరా సల్మా తదితరు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

ప్రజాశక్తి - తిరువూరు : వేసవిలో దాహం తీర్చుకునేందుకు కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, లస్సీ వంటి సహజ పానీయాలు తీసుకోవడం మంచిదని, సహజ పానీయాలకు బదులుగా శీతల పానీయాలు తీసుకుంటే మనిషి ఆరోగ్యానికి హానికరమని జనవిజ్ఞానవేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ వి.రవీంద్ర తెలిపారు. శీతల పానీయాల వల్ల దంతాలు పాడయ్యే అవకాశం ఉందని, జీర్ణ వ్యవస్థపై కూడా చెడు ప్రభావం చూపే అవకాశం ఉందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక రూపొందించిన శీతల పానీయాలు – నష్టాలు అనే అంశంపై కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.గంగాధర్, ఉపాధ్యక్షుడు ఎం.హరికృష్ణ, జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్, మండల ప్రధాన కార్యదర్శి డి.సుదర్శన్, సభ్యులు శ్రీనివాసరావు, కృష్ణా రెడ్డి, నాగ శిరోమణి తదితరులు పాల్గొన్నారు.

కత్తులతో దాడి చేసిన యువకుల అరెస్ట్

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి చిన్న తిరునాళ్లలో జరిగిన వివాదంలో కత్తులతో దాడి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయమై ఒక వర్గంపై మరొక వర్గంలోని పదిమంది యువకులపై దాడి చేయడంతో కేసు నమోదు చేసి తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు డిసిపి కె.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరునాళ్ళలో ఉన్న పాగా గోపాలరావు, రాము ఇద్దరు అన్నదమ్ములు సెంటర్లో ఉండగా దేరంగుల యాదగిరి, మక్కెళ్ళ శ్రీకాంత్ రామును సరదాగా సంభాషించడంతో ఇదే విషయమై ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ విషయమై కోపంతో మార్చి 29న రాత్రి పది గంటల సమయంలో యాదగిరి తన స్నేహితుడితో కలిసి గోపాలరావు స్నేహితుడైన దొడ్ల ఆనందమోహన్‌ను కొట్టాడు. మరుసటి రోజు యాదగిరి శ్రీకాంత్, రాజేష్ గోపాలరావు, విగ్నేశ్వర్, నవీన్, మరి కొంతమంది యువకులు ఒకరినొకరు దూషించుకున్నారు. దీంతో రాజేష్, గోపాలరావు, నవీన్ విగ్నేష్ మహేష్‌పై యాదగిరి, శ్రీకాంత్ వీరయ్య, గణేష్, గోపి, నరసింహారావు, శ్రీనివాసరావు, రాంప్రసాద్, ఉపేంద్ర, చైతన్య ఆటోలో వచ్చి కర్రలు కత్తులు పట్టుకొని తిట్టుకుంటూ వారిపై దాడికి దిగారు. ఈ దాడిలో రాజేష్ నవీన్ గోపాలరావు విగ్నేశ్వర్లకు గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికులు 108 వాహనంలో జగ్గయ్యపేటకు తరలించి మెరుగైన వైద్యం అందించారు. వీరిలో ముగ్గురు ఇప్పటికే డిశ్చార్జ్ అయ్యారని మరొకరు చికిత్స పొందుతున్నారని తెలిపారు. బాధితుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుల్ని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమావేశంలో నందిగామ ఎసిపి డాక్టర్ రవి కిరణ్, జగ్గయ్యపేట సిఐ జానకిరామ్, స్థానిక ఎస్ఐ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ లత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీలోని స్మార్ట్ ట్యూటోరియల్స్‌లో మూడు రోజులు ఉచిత కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైక్యోమెట్రిక్ – సెల్ఫ్ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి, ఆ విద్యార్థి మెంటల్ ఎబిలిటీ, ఆలోచన విధానం లాంటి అంశాలను అనాలిసిస్ చేసి ఏ కోర్స్ చేస్తే బావుంటుందో తెలిపారు. ఈ కార్యక్రమానికి బెంగళూరు నుంచి విచ్చేసిన ప్రముఖ ప్రొఫెసర్ డి.లతా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ధీటుగా రాణించాలంటే క్రమశిక్షణతో పాటు ఏ రంగాల్లో అవకాశాలు ఎక్కువ ఉన్నాయి అని మాత్రమే ఆలోచించకుండా ఏ రంగానికి తాము పూర్తిస్థాయిలో డెడికేషన్‌తో క్రియేటివ్‌గా అడ్వాన్స్‌గా ఆలోచించగలము అని విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి అని తెలిపారు. నిర్వాహకులు రహమత్ అలీ మాట్లాడుతూ విద్యార్థులను కాలేజీలో చేర్చేటప్పుడు యాజమాన్యం కూడా విద్యార్థి సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకొని చేర్చుకోవాలని, తద్వారా విద్యార్థులపై మానసిక ఒత్తిడి, ఇన్ఫీరియారిటీ, సూసైడ్ లాంటివి అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి పాలనపై వ్యతిరేకత : సౌమ్య

ప్రజాశక్తి - వీరులపాడు : మండల పరిధిలోని పెద్దాపురం గ్రామంలో దళితుడా మేలుకో మన పల్లెకు సౌమ్య అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత నందిగామ నియోజకవర్గంలో కూడా ఉందని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని రాజకీయ పరిస్థితులు నేడు నందిగామలో చూస్తున్నామని తెలిపారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని అడ్డగోలుగా ఇసుక మాఫియా ల్యాండ్ మాఫియా పెట్రేగి పోతుందని విమర్శించారు. తిరిగి వెళ్తుండగా తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడటంతో రెండో వర్గం తంగిరాల సౌమ్య వెళ్తున్న కారును అడ్డుకున్నారు. గ్రామ పార్టీకి సమాచారం తెలవకుండా గ్రామంలో కార్యక్రమం ఏర్పాటు చేయడంపై ప్రశ్నించారు. ఈ సందర్భంగా రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు పాల్పడ్డారు సకాలంలో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టి సౌమ్యను పంపించేశారు.

ఎన్నికల అనుమతి పత్రాలు పరిశీలన

ప్రజాశక్తి - వీరులపాడు : పెద్దాపురం గ్రామంలో టిడిపి నిర్వహించిన దళిత మేలుకో కార్యక్రమంలో ఎన్నికల అధికారులు అనుమతి పత్రాలు పరిశీలించారు. పత్రాలు లేని ఎన్నికల ప్రచారం నిర్వహించారని ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. టిడిపి నాయకులు వారి దగ్గర ఉన్న అనుమతి పత్రాలను పరిశీలించి వారి సభ జరిగినంత సేపు ఎన్నికల అధికారులు అక్కడే ఉండి ప్రచారం పరిశీలించారు.



ఎన్నికల అనుమతి పత్రాలు పరిశీలిస్తున్న అధికారులు



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలంలోని నరసాపురం గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి గ్రామం క్రిస్టియన్ పేటకు చెందిన మేడ రామారావు (యాకోబు. 60) చాట్రాయి నుండి వంటపని ముగించుకుని ఎక్సెల్‌పై వస్తున్నాడు. మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. విస్సన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కెకె వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలం మాగల్లు కెకె వృద్ధాశ్రమంలో తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు గరిమిడి గంగయ్య ద్వితీయ వర్ధంతి ఆదివారం నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో సంస్కరణ, చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల గరిమిడి ప్రభాకర్, ఆశ్రమ నిర్వాహకులు, మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని గోసవీడు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు ఆదివారం సాయంత్రం వైసీపీలో చేరాయి. నియోజకవర్గ ఆ పార్టీ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాసు సమక్షంలో జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలి : సిపిఎం



విలేకరులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గుడివాడ ఏరియా ఆసుపత్రిని సిపిఎం నాయకులు సందర్శించి సుందరయ్య భవన్‌లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్స్‌ను కొంత రిక్రూట్మెంట్ జరిగింది కానీ, ఏఎన్ఎంలు చాలా తక్కువ ఉండడం రీత్యా పేషెంట్‌లకు కల్పించవలసిన వసతులు కల్పించలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకు 100 పడకల ఆసుపత్రికి తగ్గట్టు ఏఎన్ఎంల సంఖ్య పెంచాలని, వర్కర్స్‌ని పెంచాలని, డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని, సైకిల్ స్టాండ్‌ను, విశ్రాంతి భవనమును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఇప్పుడు కొత్త ఆసుపత్రి వచ్చిన తర్వాత కూడా వర్కర్స్‌ని ఏర్పాటు ఇప్పటికీ చేయకుండా పాత వాళ్లతోనే రెండు కాంపౌండ్స్ పనులు చేయించడం వల్ల వర్కర్స్ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి వర్కర్స్‌ను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, ఐద్వా కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వల్లభనేని బాలశౌరి

అవనిగడ్డలో బాలశౌరికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-అవనిగడ్డ : బందరు జనసేన టిడిపి బిజెపి పార్టీల పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మొట్టమొదటిసారి అవనిగడ్డకు విచ్చేసిన సందర్భంగా ఆయనకు జనసేన టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. శనివారం సాయంత్రం చిలకలపూడి పాపారావు కార్యాలయం వద్దకు విచ్చేసిన బాలశౌరికి ఎదురు వెళ్లి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అవనిగడ్డ నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలశౌరి ని పూలదండల తో టిడిపి జనసేన నాయకులు అభిమానులు సత్కరించారు. అనంతరం సీతాయలంక వద్ద గల కోటగిరి లంకలోని ఆర్సిఎం చర్చిలో ఈస్టర్ సందర్భంగా అర్ధరాత్రి జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో ఎంపీ బాలశౌరి పాల్గొని చర్చి ఫాదర్ సురేష్ మెరిలో దీవెనలు పొందారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, పార్టీ నాయకులు చిలకలపూడి పాపారావు, గుడివాక శేషుబాబు, సీనియర్ నాయకులు బచ్చు వెంకట్నాథ్ ప్రసాద్, టిడిపి నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, తదితరులు పాల్గొన్నారు

గడపగడపకూ వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో ఎనికేపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గడప గడపకు వంశీ ప్రచారం చేశారు. ఈస్టర్ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో వంశీ మోహన్ అఖండ మెజార్టీతో గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు క్రైస్తవ మత పెద్దలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు. వైయస్ఆర్సీపీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



ప్రార్థనలు చేస్తున్న వంశీ

రాష్ట్రస్థాయిలో ఉమ్మడి కృష్ణాజిల్లాకు పతకాలు



ప్రజాశక్తి-గన్నవరం : తిరుపతిలో ఈ నెల 30,31 తేదీలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల పాఠశాల క్రీడా సమాఖ్య అండర్ 19,17 మోడరన్ పెంటాథ్లేన్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టు క్రీడాకారులు 6 పతకాలు కైవసం చేసుకున్నట్లు పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శులు కొడాలి రవి కాంత, దాసరి శ్రీనివాసరావు సంయుక్త ప్రకటనలో ఆదివారం తెలిపారు. అండర్ 19 విభాగం లో వై. రోహిత్ మల్లిఖార్జున్ ప్రతిభ కనబరచి పసిడి పతకం కైవసం చేసుకోగా, వి. గిరీష్ రజత పతకం, బి. గిజ్జాష్ చతుర్ధ స్థానంలో నిలిచారు. అలాగే బాలికల విభాగం లో ఉప్పలపాటి ప్రేమామత పసిడి పతకం, కొయ్య హర్ష మేఘన రజత పతకం సాధించారు. అండర్ 17 బాలికల విభాగం లో వెలగపూడి నిధన పసిడి పతకం సాధించినట్లు రవి కాంత శ్రీనివాసరావు లు తెలిపారు. కాగా ఈ ఆరుగురు, రాకేష్ స్టాండ్ బై క్రీడాకారులు త్వరలో మహారాష్ట్ర నందు వచ్చే నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. క్రీడల్లో అసమాన నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులకు, వీరికి చక్కటి సూచనలు ఇచ్చిన శిక్షకులు సి.హెచ్. భవాని (పి.డిజడ్‌పి హెచ్ స్కూల్ ముదునూరు) శ్రీనివాసరావులను కృష్ణా జిల్లా ఆర్.ఐ.ఓ పి.రవి కుమార్, యస్‌టిఆర్ జిల్లా డి. వి. ఇ ఓ సి యస్. యస్.యన్ రెడ్డి ఉమ్మడి కష్ణా జిల్లా మోడరన్ పెంటాథ్లేన్ సంఘం ఇంచార్జి ధనియాల నాగరాజు అభినందించారు.జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు.



మాట్లాడుతున్న ఉప్పాలరాము, చంద్రశేఖర్

వైసిపి అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం లోని పోసినవారిపాలెం,గంజాలవారి పాలెం, పిండి వారిపాలెం గ్రామాల్లో ఆదివారం ప్రజాదీవెన కార్యక్రమాల్లో పెడన నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్, కష్ణాజిల్లా జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాము, చంద్రశేఖర్ ఇంటింటికీ తిరిగి ఎన్నికల కరపత్రా లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం : టిడిపిలోకి వలసలు కొనసా గుతున్నాయి. ఆదివారం గన్నవరం పార్టీ కార్యాలయంలో ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు సంసోను, మూలూరు వెంకయ్య, గోల్కొండ మత్తయ్య, కంతేటి జోజిబాబు, కంతేటి రాంబాబు, గోల్కొండ రవిచంద్ర, గొల్లపల్లి వంశీ, చలపాటి కనకరావు, చావల రాజేష్, పల్లిపోగు కిషోర్ వైసీపీ నుంచి టిడిపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి గన్నవరం నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బచ్చుల బోసు , జాస్తి శ్రీధర్, జూపల్లి సురేష్ , మద్దినేని వెంకటేశ్వరరావు, ఆరుమల్ల క్రిష్ణారెడ్డి , తులిమిల్లి ఝాన్సీ , కొమ్మూరాజు సుధీర్ , చిక్కవరపు నాగమణి తదితరులు పాల్గొన్నారు.



కలుపు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని తోటలోళ్లూరు గ్రామంలో కలుపు మందు తాగి వ్యక్తి మతి చెందిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. తోట్లవల్లూరు ఎస్సై పి విశ్వనాథ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తోట శ్రీనివాసరావు(60) ఈనెల 29వ తేదీన కలుపుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. గ్రహించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం విజయవాడలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స చేయిస్తున్నారు. చికిత్స పొందుతూ శ్రీనివాసరావు ఆదివారం ఉదయం మతి చెందాడని ఎస్ఐ విశ్వనాథ్ తెలిపారు. శ్రీనివాస రావు కుమారుడు చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం కోలవెన్ను గ్రామంలో అక్రమ మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న పిట్టా నారాయణరావు నుంచి 70 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇతనిని విచారించగా ఇతను కంకిపాడు సెంటర్లో ఒక బ్రాంది షాపులో ఈ సీసాలను తెల్లవారుజామున తీసుకున్నట్లు తెలిపాడన్నారు. నారాయణరావుకు అమ్మిన బ్రాంది షాపులో సేల్స్ మ్యాన్ అయిన లాం రాకేష్ ను కూడా అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా బెల్ట్ షాప్ నిర్వహించినా లేక వైన్ షాప్స్‌కి సంబంధించిన సిబ్బంది బెల్ట్ షాప్ నిర్వాహకులకు మద్యం సీసాలను అమ్మినా వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : అక్రమంగా మద్యం తరలిస్తున్న కోడేరు గ్రామానికి చెందిన అంగడాల ఏసుబాబు వద్ద రూ.1140 విలువ చేసే మద్యాన్ని కష్టాపురం గ్రామంలో పట్టుకున్నట్లు ఎస్సై కుడిపూడి శ్రీనివాస అన్నారు. మండలంలోని పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ జూదాలు, పేకాటపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఎన్నికల వేళ ప్రతిఒక్కరూ ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగం చుకోవాలన్నారు.

ఇసుక, మట్టి తవ్వకాలు చేపడితే చర్యలు : తహశీల్దార్

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలంలో ఎక్కడైనా ఇసుక, బుసక ,మట్టి తవ్వకాలు చేపడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు అవనిగడ్డ, పులిగడ్డ, అశ్వరావుపాలెం, దక్షిణ చిరువోలు లంక, మోదుమూడి, ఎడ్లలంక, వేకనూరు గ్రామాల పరిధిలో రెవెన్యూ పోలీస్ పంచాయతీ ఉద్యోగులతో ఒక్కో గ్రామానికి నలుగురు చొప్పున ప్రత్యేక బందాలను నియమించినట్లు చెప్పారు. మట్టి ఇసుక అక్రమ రవాణా జరగకుండా వీరంతా పర్యవేక్షణ చేపడతారని తెలిపారు. ఎక్కడైనా అక్రమంగా మట్టి ఇసుక తవ్వకాలు చేపడితే సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని తాసిల్దార్ తెలిపారు.

రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యునిగా సురేంద్ర

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలంలోని తోట్లవల్లూరు గ్రామానికి చెందిన నేలపు సురేంద్రను రాష్ట్ర రజక సాధికార కమిటీ సభ్యులుగా నియమించినట్లు ఆదివారం సురేంద్ర పత్రిక సమావేశంలో తెలిపారు. టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజకీయ సాధికార కమిటీని ఏర్పాటు చేశారని, అందులో సురేంద్ర ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎందుకు సంబంధించిన నియామక పత్రాన్ని పార్టీ శ్రేణుల ద్వారా అందుకున్నట్లు తెలిపారు.



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న సంఘ సభ్యులు

ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - వత్సవాయి : ఆర్యవైశ్య సంఘం అభివద్ధికి ఆర్యవైశ్యుల తరపున ఎంతో కృషి చేస్తామని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపం ప్రాంగణంలో సంఘ ప్రధాన కార్యదర్శి గుర్రం కృష్ణవేణి ఆధ్వర్యంలో 17 నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు రూ.34 వేల విలువచేసే నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అమెరికా వాస్తవ్యులు మిట్టపల్లి వంశీకృష్ణ, గీత వాణి ఖమ్మం వాస్తవ్యులు పసుమర్తి సంతోష్ పావని ముత్యాల కోటిలింగాల పురోహితులు తేజ ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మోటమర్రి లక్ష్మి మహాసభ ప్రత్యేక ఆహ్వానితులు గుర్రం మోహన్‌రావు, కార్యదర్శి నాళ్ళ చిన్న సత్యంబాబు కోశాధికారి కొత్తమాసు రామారావు, జిల్లా ఉపాధ్యక్షురాలు సూరే శ్రీదేవి జిల్లా సేవా కార్యక్రమాల కమిటీ చైర్మన్ సముద్రాల పద్మావతి, మహాసభ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నాళ్ల కృష్ణకుమారి, ఇసి మెంబర్ యర్రా పద్మ,బొగ్గవరపు రమాదేవి, దుగ్గి శైలజ, చిరునోముల ఉష, 100 మంది సభ్యులు పాల్గొన్నారు.

రజక సాధికారిక సమితి కన్వీనర్‌గా శివ

ప్రజాశక్తి - భవానీ పురం : జిల్లా పార్లమెంట్ రజక సాధికారిక సమితి కన్వీనర్‌గా భవానీపురానికి చెందిన ముదిగొండ శివను నియమించారు. ఈ మేరకు నగరంలోని రజక అభ్యుదయ సంఘం విజయవాడ కార్యాలయంలో ఆదివారం రజకుల ముఖ్య సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిడిపి రజక సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ గుర్రపుశాల రామకృష్ణ, టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి వల్లూరు మధుసూదన్‌రావు హాజరయ్యారు. టిడిపి రాష్ట్ర కమిటీ, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఆదేశాల మేరకు శివకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ టిడిపి అంటే బిసిల పార్టీ అని టిడిపి బిసిలకు వెన్నెముక అని మన రజకులంతా రేపు జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులైన పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)ని, ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సాధికార సమితి సభ్యులు గుండారపు వెంకటేశ్వరరావు నాంపల్లి కోటేశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి.హైవే ఫీడర్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా ఈ నెల 1వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు (2 గంటలు) విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, బి.వి.సుధాకర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు సరఫరా భవానీపురంలోని వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్, హైవే రోడ్ వెంకటేశ్వర ఫౌండ్రి నుండి స్వాతి థియేటర్ వరకు, ఆశ్రమం రోడ్, బేతపూడి అరుణకుమారి రోడ్, బాజీబాబా మందిరం రోడ్, సభాపతి రోడ్, ఔట్ ఏజెన్సీ, మీరా సాహెబ్ రోడ్ వరకు నిలిపివేయబడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సుందర్‌రావుకు అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో 68 పోల్ అవ్వగా 42 ఓట్లతో అత్యధిక మెజారిటీతో గెలిచి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అన్నెపాగ సుందరరావును ఆదివారం రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా సుందర్ అభినందనలు తెలిపి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిట్టూరి నరసింహారావు, రావూరి నాగేశ్వరావు, అన్నెపాగా కిషోర్, వడ్డెపూడి సాయి, పసుపులేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత యోగా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం శివాలయం సెంటర్‌లో గల భవానీ టవర్స్‌లో ఉచిత యోగా శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఆసిఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి యోగా నిత్య సాధన చేయాలని, దాని ద్వారా ప్రతి మానవుడు క్రమశిక్షణకు అలవాటు పడతారని, మానవ జీవితంలో యోగ ఒక భాగం అవ్వాలని ఆసిఫ్ అన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులు. ప్రాప్తి యోగి త్రిలోక యోగ, కళాధర్ యోగ, నంది యోగ, మంజుల యోగ , వీరి సారధ్యంఓ ప్రారంభించారు. వైసిపి రీజినల్ కోఆర్డినేటర్. నాళం నాగేశ్వరరావు, స్థానిక.41డివిజన్ కార్పొరేటర్ ఎండి ఇర్ఫాన్, సీనియర్ నాయకులు. జిఎంసి భాషా షేక్ రఫీ, లలితా బ్రాండ్ భాషా కనకారావు, మల్లికార్జునరావు, పశ్చిమ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి షేక్



ఆసిఫ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భవానీ టవర్స్ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



స్కిప్పింగ్ ఆడుతున్న విద్యార్థులు

విద్యార్థులకు ఆటలు

విజయవాడ : ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సరస్వతి సామ్రాజ్య అధ్యక్షతన ప్రతి ఆదివారం జరిగే కార్యక్రమంలో భాగంగా స్కిప్పింగ్ గేమ్ (తాడు ఆట) నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి కె.రమాదేవి తెలిపారు. విద్యార్థులకు విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం కలిగించటం, శరీరం ఫిట్నెస్ కలిగి ఉండటం, ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు. పిల్లలను ఆటలు ఆడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ భాగవతుల సీతారామ శర్మ, సంగీతం టీచర్ మాధురి, విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి అందజేశారు. ప్రథమ బహుమతి తరుణి, ద్వితీయ బహుమతి కీర్తన, తృతీయ బహుమతి రాజేశ్వరి, కన్సొలేషన్ బహుమతి గాయత్రి అందుకున్నారు.

25న గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్ష

ప్రిన్సిపల్ ఎస్.శివకుమారి వెల్లడి

ప్రజాశక్తి - భవానీపురం : ఈ నెల 25న 5,6,7,8 తరగతులకు గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు విజయవాడ భవానీపురం ఐరన్ మార్కెట్ లో గల గురుకుల విద్యాలయ (బాలికల) ప్రిన్సిపల్ ఎస్.శివకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ, గుంటూరు వారిచే 2003 సంవత్సరంలో స్థాపించబడిన ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల (మైనారిటీ బాలికలు) పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.శివ కుమారి తెలిపారు. కోస్తా జిల్లాలైన శ్రీకాకుళం నుండి నెల్లూర్ జిల్లా ముస్లిం, మైనారిటీలకు రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు (బాలికలు) 2024-25 విద్యాసంస్థలకు 5వ తరగతి అన్ని సీట్లకు, 6, 7, 8 తరగతులకు మిగిలి ఉన్న సీట్లకు ప్రవేశ పరీక్ష ఈ నెల 25వ తేదీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసేందుకు ఈ నెల 5వ తేదీ ఆఖరు అని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు (బాలికలు) బిసి - ఈ, బిసి- బి, దూదేకుల బాలికలకు నేరుగా ప్రవేశం కల్పించబడుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఈ వెబ్‌సైట్ https://aprs.apcfss.in చేసుకోవచ్చని తెలిపారు. మిగతా వివరాలకు ప్రిన్సిపల్ ఫోన్ నెం.8712625036కు సంప్రదించాలని ఆమె కోరారు.



టిడిపిలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న సౌమ్య

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ కాకాని నగర్‌లో పున్నవెళ్లి శ్యామల, గుండాల నాగమణి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు అనాసాగరం గ్రామం నుంచి వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. పార్టీ కండువా కట్టి కప్పి సాదరంగా పార్టీలోకి మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 4 సంవత్సరాల 10 మాసాల్లో రాష్ట్ర ప్రజానీకాన్ని జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. రానున్న ఎన్డీఏ ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు యువతకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పించి డీఎస్సీని కూడా ప్రకటిస్తారని తెలిపారు.

పీస్ కమిటీలతో వెస్ట్ ఏసిపి సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఎన్‌టిఆర్ జిల్లా కమిషనరేట్, పోలీస్ కమీషనర్ కాంతి రానా టాటా ఉత్తర్వుల మేరకు డిసిపి హరికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం వెస్ట్ ఏసిపి మురళీ కృష్ణారెడ్డి, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ గణేష్ కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మసీదుల పీస్ కమిటీ సభ్యులతోనూ, మసీదు పెద్దలతోనూ సమావేశం నిర్వహించారు. రంజాన్ పండుగ నేపథ్యంలో స్పెషల్ ప్రేయర్స్ (జాగ్నేయ్ కిరాత్) సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకునేలా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు.



మాట్లాడుతునన ఏసిపి కృష్ణారెడ్డి

ఐదేళ్లలో నందిగామ అభివృద్ధి :ఎంఎల్ఎ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మెయిన్ బజార్ 8వ వార్డులో ఆదివారం వైసిపి శ్రేణులతో కలిసి.. ప్రతి గడపకు తిరుగుతూ ప్రచారంలో నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో ఎమ్మెల్యేగా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుందన్నారు. నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించామని, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని తెలిపారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ జగన్మోహన్‌రావు

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో జగ్గయ్యపేట నియోజకవర్గం గిరిజన సమితి ఆధ్వర్యంలో ఆదివారం గిరిజన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న గిరిజనులకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఉపాధికి సబ్సిడీపై రుణాలు మంజూరు చేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేసినట్లు తెలిపారు. సబ్సిడీపై కార్లను, ట్రాక్టర్లను, జెసిబిలను 50శాతం సబ్సిడీపై గిరిజనులకు ఇచ్చినట్లు చెప్పారు. గిరిజన పిల్లలు విదేశాలలో చదువుకోవడానికి విదేశీ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి దాని ద్వారా వారికి విద్యతో పాటు ఉపాధిని కల్పించి ఇతర దేశాలలో స్థిరపడేలా చేసింది చంద్రబాబు నాయుడు అన్నారు.

పింఛన్లు పంచకుండా అడ్డుకున్న చంద్రబాబు : అరుణ్‌కుమార్

ప్రజాశక్తి- నందిగామ : వాలంటీర్లు పింఛన్లు అందించకుండా.. చంద్రబాబు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయించి అవ్వాతాతల నోట్లో మట్టి కొట్టారని ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ ఆగ్రహము వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'వాలంటీర్లు విధులు నిర్వహించకుండా చంద్రబాబు ఫిర్యాదు చేయడాన్ని' ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి వద్దకే.. చేరుస్తున్న వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు, ఆయన బ్యాచ్ మొదటి నుంచి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. నందిగామలో కూడా పట్టణానికి, ప్రజలకు మేలు జరిగే పనులు, రోడ్డు విస్తరణ- డివైడర్ లతో పాటు - సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులను కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయించి అభివద్ధి పనులను ఆపివేయించటం హేయమైన చర్య అన్నారు.



చంద్రబాబు మంచిని చూసి సహించలేరు

- అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్ బాబు, వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న మంచిని చూసి సహించలేని వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు.ఆదివారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వదాతలకు వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి అందజేస్తుంటే సహించలేని చంద్రబాబు నాయుడు,నిమ్మగడ్డ రమేష్ కుమార్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి అవ్వ తాతలకు పేదలకు పెన్షన్లు అందకుండా చేయిస్తు న్నారని ఆరోపించారు. అదేవిధంగా ఎస్సీలు ఎన్నికల్లో నుంచోడం ఆయనకి ఇష్టం ఉండదని అందుకోసమే ఒక ట్రక్ డ్రైవర్ ఎంఏ బిఈడి చేసిన విద్యాధికుడికి టికెట్ ఇస్తే చంద్రబాబు ఎగతాళి చేస్తున్నాడని దీనితో ఆయన దళితుల పట్ల సంకుచిత స్వభావం బయటపడిందన్నారు. బడుగు బలహీన వర్గాల సామాజిక అభివద్ధికి కషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. అదేవిధంగా బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, దుర్బుద్ధి గల వ్యక్తి అని, అతను ఒక బ్రోకర్ అంటూ తీవ్రంగా దుయ్యబట్టారు. వైఎస్ కుటుంబ పెట్టిన రాజకీయ భిక్షతో బాలశౌరి రెండుసార్లు పార్లమెంటుకు వెళ్లాడనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే దివిసీమను ప్రజలపై ప్రేమ పుట్టుకొస్తుందని, బాలశౌరి మాటలను ఆయన మోసా లను ప్రజలు గుర్తించారని, ఎప్పటికీ అవనిగడ్డ నియోజకవర్గం ప్రజలు నమ్మరని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కష్ణా గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జొన్నలు ఇంచార్జ్ కడవకోలు నరసింహారావు, దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గో రుముచ్చు ఉమా, మాజీ సర్పంచ్ నలుకుర్తి పథ్వి రాజు, పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాజుల జై గోపాల్ పాల్గొన్నారు

తవ్వకాలకు అడ్డుకట్ట

- స్పందించిన ఉన్నతాధికారులు
- 'ప్రజాశక్తి' కథనాలకు స్పందన

ప్రజాశక్తి-పెడన : ఎట్టకేలకు ఉన్నత అధికా రులు స్పందించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై కొరడా జ్ఝులిపించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు. దీంతో చేసేది లేక తాసిల్దార్ తో పాటు మండల అధికారులు ఈ అక్రమాలను అరికట్టడానికి ముందుకు వచ్చారు. ఇందులోని భాగంగానే శనివారం మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ అధికారులతో (వీఆర్వోల) తో సమావేశాలు నిర్వహించారు. ఈనెల ఒకటవ తేదీన 'మట్టిని తవ్వేస్తున్నారు' తొమ్మిదవ తేదీన 'యదేచ్ఛగా మట్టి దందా' 17వ తేదీన 'మడ అడవుల ఆక్రమణ' 27వ తేదీన 'యదేచ్ఛగా మట్టి తవ్వకాలు' అన్న వార్తలు ప్రజాశక్తిలో వెలువడిన సంఘటన పాఠకులకు విధితమే. దీనిపై జిల్లా కలెక్టర్ రాజబాబు స్పందిస్తూ మండల, నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎలాంటి తవ్వకాలు, ఆక్రమణలు జరిగితే ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల నియమావళి నిబంధనల ప్రకారం ఇలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలుస్తోంది. దీనిపై స్పందించిన తాసిల్దార్, ఎంపీడీవో లు గ్రామాల్లోని విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే ఎలాంటి అక్రమార్కులైన చర్యలు తీసుకోవాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయా గ్రామాల్లోని జరుగుతున్న మట్టి మాఫియా అక్రమ తవ్వకాలపై బడా బాబులకు అంతరాయం ఏర్పడింది.

కొల్లును విమర్శించే హక్కు పేర్నికి లేదు : టిడిపి



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నీటి కష్టాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో మెంబర్ కొల్లు రవీంద్రను విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే పేర్ని నానికి లేదని మాజీ జడ్పీటీసీ లంకే నారాయణ ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. రవీంద్రపై పేర్ని నాని చేసిన విమర్శలను వారు తీవ్రంగా ఖండించారు. ఆదివారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజల నీటి కష్టాలను తీర్చలేని పాలకులకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. వైసీపీ అసమర్థ పాలనలో గ్రామాలలో ప్రజల దాహం కేకలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. అనేక గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసం అలమటిస్తున్నా రన్నారు. మండు వేసవిలో కూడా ప్రజలకు మంచినీరు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది అని అన్నారు. ఈ సమావేశంలో చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, బందరు మండల టీడీపీ అధ్యక్షులు కుంచే నాని, టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పీవీ ఫణి కుమార్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : సాటి వారికి తోచిన విధంగా సహాయం చేయడం మానవత్వానికి నిదర్శమని హెబ్రోను ప్రార్థనామందిరం దైవ సహాయకుడు, ప్రముఖ వైద్యుడు జాన్ డేవిడ్ అన్నారు. లయన్స్ క్లబ్ ఉయ్యూరు అధ్యక్షుడు ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ పురస్కరిం చుకుని హెబ్రోను ప్రార్థనామందిరంలో ఆదివారం పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ ఈస్టర్ పండుగ రోజు పేదలకు స హాయం చేయడం దైవకార్యంగా భావించాలన్నారు. ప్రేమ, దయ, కరుణ, తోటివారికి సాయపడడం దైవత్వంగా తలంచి ముందుకు వచ్చిన లయన్ క్లబ్ సభ్యులకు దైవప్రా ర్థనతో ఆశీర్వచనాలందించారు. మరిన్ని సేవాకార్యక్రమాలు చేసేందుకు దేవుని కప ఉండాలని ఆకాంక్షించారు. డాక్టర్ జ్యోతి, చంటిబాబు, లయన్స్ ప్రతినిధులు హసన్, ది నవహి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకులు అందజేస్తున్న జాన్ డేవిడ్ , ఇస్మాయిల్



ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామంలో రామాలయం నిర్మాణం కొరకు టీడీపీ నాయకులు కుంపటి సుబ్బారావు రూ.50 వేలు విరాళం చెక్కు రూపంలో ఆలయ కమిటీకి ఆదివారం అందించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి రాములవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి సన్నిధిలో టీడీపీ నాయకులు కుంపటి సుబ్బారావు రూ. 50 వేలు విరాళాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ రామాలయం గోగినేనిపాలెం అత్తులూరి కోటేశ్వరరావు స్థలమును నందు గోగినేనిపాలెం గ్రామములో నిర్మాణం జరుగుతుండగా, దాతల నుంచి ఆలయ కమిటీ సభ్యులు విరాళాలను సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంపటి సుబ్బారావు ప్రత్యేకంగా కమిటీ సభ్యులను భద్రాచలం రామాలయానికి తీసుకుని వెళ్లి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

నేటి నుంచి ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నుండి ఏప్రిల్ 25 వరకు పాలిసెట్ -2024 ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పాలిటెక్ని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. ఈ తరగతులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 01:20 నిముషాల వరకు దావాజీగూడెంలోని కళాశాల లో జరుగుతాయన్నారు. విద్యార్థుల ఉపయోగించుకోవాలని కోరారు.

గూడూరులో 'కాగిత' ప్రచారం

ప్రజాశక్తి-గూడూరు : రాష్ట్రాబివృద్ధికి ఎన్డీయే కూటమి అభ్యర్థులుగా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యేగా పెడన నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న తనను, జనసేన ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని కాగిత కృష్ణప్రసాద్ కోరారు. ఆదివారం గూడూరు మండలంలోని తరకటూరు, మడిపట్ల, కాంచాకోడూరు, రాయవరం, పోలవరం, ఐదుగుళ్ల పల్లి, మల్లవోలు గ్రామాలలో టిడిపి, జనసేన, బీజేపీ, గ్రామ స్థాయి నాయుకులు, కార్యకర్తలతో కలసి కాగిత కష్ణప్రసాద్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన ఇంచార్జ్ పంచకర్ల సురేష్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పడవల శ్రీరామ్ కొండ , టిడిపి, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు పోతన స్వా మి, దాసరి సాయిరాం, కొల్లపల్లి రజిని, గోపి నాగబాబు పాల్గొన్నారు.

గూడూరు టిడిపి కార్యాలయంలో కృష్ణప్రసాద్ ను కలిసిన ఎంపి అభ్యర్థి బాలశౌరి

పెడన నియోజకవర్గం గూడూరు మండలం టిడిపి ఆఫీస్‌లో ఆదివారం మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పెడన నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కష్ణ ప్రసాద్ ను కలిశారు.



బాలశౌరిని సన్మానిస్తున్న కాగిత కృష్ణప్రసాద్

మోపిదేవిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా ఆదివారం సాయంత్రం దర్శించు కున్నారు. ఆలయ అధికారులు, అర్చక బందం వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శిం చుకుని విశేష పూజలు నిర్వహించారు. అర్చక బృందంశేష వస్త్రాలతో వారిని సత్క రించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ఎస్ చక్రధరరావు స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు న్యాయమూర్తి కి అందజేశారు.



చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన మండ లంలోని వేమ వరం గ్రామంలో వేచేసి యున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుండి సుమారు 20 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి వారి మొక్కుబడులు తీర్చుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ శేషం వీర వెంకట కష్ణమూర్తి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ఉచితంగా మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : మండు వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడం ప్రశంసనీయమని చల్లపల్లి సీఐ సిహెచ్.నాగప్రసాద్ అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం చల్లపల్లి సంత బజారు సెంటర్లో జీజీఎం చర్చి పాస్టర్లు జీ.ఏసు రాజు, గోల్కొండ డేవిడ్ ఆధ్వర్యంలో బాటసారులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సిఐ నాగప్రసాద్, చల్లపల్లి ఎస్ఐ సిహెచ్.చినబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాటసారులకు నాలుగు వేల లీటర్ల మజ్జిగను ఉచితంగా పంపిణీ చేశారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

చక్రబంధంలో కృష్ణలంక



- పెరిగిన ట్రాఫిక్... తరుచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు...

ప్రజాశక్తి-విజయవాడ: ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకొని విజయవాడ కృష్ణలంక వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ పద్మవ్యూహంలో నలిగిపోతూ ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని భీతిల్లిపోతున్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ఆయా శాఖల అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకుంటున్న పరిస్థితి లేకుండా పోయింది. అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. రోజంతా రెక్కాడితే కానీ డొక్కాడని బతుకుజీవులు ఈ ప్రాంతంలో అత్యధిక మంది నివశిస్తున్నారు. ప్రధానంగా కృష్ణలంక దాటి నగరంలోకి, ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే జాతీయ రహదారి దాటి వెళ్లాల్సి ఉంటుంది. ప్రతి డివిజన్‌కు సబ్‌వే సదుపాయం లేక, ప్రధాన రహదారిని దాటుకుంటూ వెళ్లాలంటే పెరిగిన ట్రాఫిక్‌తో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భీతిల్లిపోతున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖ వైపు, అలాగే హైదరాబాద్ నుంచి ఒంగోలు, తిరుపతి, చెన్నై వెళ్లే వాహనాలు రోజుకు వేల సంఖ్యలో పెరిగిపోయాయి. మరొక వైపున పిఎన్ బస్‌స్టేషన్ నుంచి రాష్ట్ర నలుమూలలకే గాక, తెలంగాణా, చెన్నై, బెంగుళూరు తదితర సుదూరు ప్రాంతాలకు కూడా ఇక్కడ నుంచి ఆర్టీసి సర్వీసులు పెద్ద ఎత్తున నడుస్తుంటాయి. వీటితో పాటు ప్రయివేటు ట్రావెల్స్, టు విల్లర్స్, ఫోర్ విల్లర్స్ ఇలా రోజుకు వేల సంఖ్యలోనే వాహనాలు ఈ రహదారి నుంచి వెళ్తుంటాయి. ఇటువంటి నేపథ్యంలో స్థానిక పిఎన్ బస్‌స్టేషన్‌కు, ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే హైవే ను దాటి వెళ్లాల్సి ఉంటుంది. అంతేగాక హైవే పై లైటింగ్ వ్యవస్థ అధ్వాన్నంగా తయారయింది. ఎప్పుడు ఉంటుందో...ఎప్పుడు ఆరిపోతుందో తెలియని విధంగా లైటింగ్ వ్యవస్థ తయారయింది. విపరీతంగా పెరిగిన ట్రాఫిక్, లైటింగ్ వ్యవస్థ సరిగా లేకపోవడం, పెరిగిన అవసరాలు కారణంగా రోజుల్లో ఎక్కువ సార్లు ఈ రహదారిపై నుంచి రాకపోకలు జరపాల్సి వస్తుండటంతో విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, ఇతర ప్రజలు ప్రమాదాలకు గురికావాల్సి వస్తోంది. వారధి సమీప బస్‌స్టేషన్ నుంచి పిఎన్ బస్‌స్టేషన్ వరకు హై-వే పై ప్రమాదాల నివారణకు సరైన సిగ్నల్ వ్యవస్థ, జీబ్రా లైనింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ అండ్ సివిల్ పోలీసులు అందుబాటులో లేక నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న ఘటనలు తరుచూ చోటు చేసుకుంటున్నాయని పోలీసుల రికార్డులే విధితం చేస్తున్నాయి. అయినా అటు హై-వే అథారిటీ అధికారుల్లో, ఇటు పోలీసు, ఆర్టీసి అధికారులు ప్రమాదాల నివారణకు కనీసమైన జాగ్రత్తలు తీసుకుంటున్న దాఖలాలు లేవని ఈ ప్రాంత వాసులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఇప్పటికయినా ప్రమాదాల నివారణకు హై-వేపై పటిష్టమైన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కృష్ణలంక వాసులు, ఆర్‌టిసి ప్రయాణికులు కోరుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

రాజకీయ చక్రబంధంలో వాలంటీర్లు

ప్రభుత్వ ఉద్యోగం అనే భావనతో ఉన్నత చదువులు చదివిన పలువురు వాలంటీర్లుగా బాధ్యతలు చేపట్టారు. ఎప్పటికైనా తమ కొలువులు క్రమబద్ధీకరణ జరుగుతుందని, వేతనాలు పెరుగుతాయనే భావంతో రూ.5 వేల గౌరవ వేతనానికి పని చేస్తున్నారు. స్థానిక రాజకీయ నాయకుల బెదిరింపులకు, వేధింపులను భరిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. అయితే ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గాల్లో ఏ సమావేశం జరిగినా వైసిపి నేతలు వాటి నిర్వహణ బాధ్యతలు వాలంటీర్లకే అప్పగిస్తున్నారు. 'ఇది మన ప్రభుత్వం, మళ్లీ అధికారంలోకి రావాలంటే అది మీదే బాధ్యత' అంటూ వాలంటీర్ల పై ఒత్తిడి తెస్తున్నారు. ఇంటింటికి వెళ్లి జగన్మోహన్‌రెడ్డి సిఎం కాకపోతే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని ప్రచారం చేయండి అంటూ వైసిపి నేతల ఒత్తిడి వాలంటీర్లపై రోజురోజుకు పెరుగుతోంది. అధికార పార్టీ నేతలు ఒత్తిడికి గురైన కొంతమంది వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి చేసి వేటుకు గురయ్యారు.

పెన్షన్ల పంపిణీ బాధ్యత నుంచి తొలగింపు

ప్రతినెలా ఒకటో తేదీన వివిధ సామాజిక పెన్షన్ల పంపిణీ బాధ్యత వాలంటీర్లు నిర్వహిస్తున్నారు. కృష్ణాజిల్లాలో వివిధ సామాజిక పింఛన్లు 2,46,080 లబ్ధిదారులకు ప్రతి నెల రూ.72.52 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 2,27,293 మంది లబ్ధిదారులకు రూ.63.09 కోట్లు పంపిణీ చేస్తున్నారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పెన్షన్ల పంపిణీ బాధ్యత నుంచి వాలంటీర్లు తప్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. దీనిని అధికార పార్టీ నేతలు ప్రతి నెల ఒకటో తేదీన వద్ధులతో పాటు, ఇచ్చే వివిధ సామాజిక పెన్షన్లను ఇవ్వకుండా విపక్ష టిడిపి, జనసేన, బిజెపి పెద్ద ఎత్తున కుట్ర చేశాయంటూ ప్రచారం ప్రారంభించారు. దీనికి ప్రతిగా విపక్షాలు తాము పింఛన్లు నిలిపివేయమని చెప్పలేదని, కావాలని అధికార పార్టీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఎదురుదాడికి దిగారు. మరోవైపు అధికారులు సామాజిక పెన్షన్లు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద సచివాలయం సిబ్బంది అందరూ సామాజిక పెన్షన్లు పంపిణీ చేస్తారంటూ అధికారులు ప్రకటించారు.

దళితులను హేళన చేసే పార్టీలకు గుణపాఠం చెప్పాలి : కంతేటి

ప్రజాశక్తి-మంగళగిరి: దళిత ట్రక్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే సీటు ఇచ్చారని హేళన, అపహాస్యం చేస్తూ అగ్రకుల అహంకారాన్ని వ్యక్త పరుస్తూ చంద్రబాబునాయుడు దిగజారారని మంగళగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం, వైఎస్ఆర్సిపీ పార్టీలు దళితులను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నాయన్నారు . అనాదిగా అణిచివేతకు గురైన దళితులను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్య అనే అస్త్రంతో చైతన్య పరిచారన్నారు. అగ్రవర్ణాలు ఇంకా ప్రాచీన కాలంలోనే ఉండి దళితులను అవమానపరుస్తున్నారన్నారు. దళితులను హేళన చేసిన, అవమానపరిచిన పార్టీలకు సార్వత్రిక ఎన్నికల్లో దళితులు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.



మెరుగైన పెన్షన్ సాధనకు పోరాటమే మార్గం

వాటి కోసం ఐక్యంగా ఉద్యమించి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మికుల హక్కులను, వారి సదుపాయాలను హరించడంతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కూడా కాలరాస్తుందని దుయ్యబట్టారు. పెరుగుతున్న ధరలు, ఖర్చులకనుగుణంగా ఎపిఎస్ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ మెరుగైన పెన్షన్ సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు భారీ మొత్తంలో వివిధ రూపాల్లో రాయితీలు, రుణమాఫీలు కల్పిస్తూ, ఉద్యోగులకు, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఏ విధమైన రాయితీలూ కల్పించడం లేదని అన్నారు. సుప్రీం కోర్టు చెప్పిన హైయ్యర్ పెన్షన్ విధానం మీద స్పష్టత లేదని, అంతా గందరగోళంగా తయారయిందని, దీని వల్ల రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. హక్కులు, సదుపాయాల సాధన కోసం అన్ని సంఘాలను కలుపుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పశ్చిమ కృష్ణా ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ఎపిఎస్ఆర్‌టిసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులు చేసే ఉద్యమాలకు ఎన్‌జిఒ సంఘం సంపూర్ణ మద్దతునిస్తుందని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్ చాలా తక్కువ అని, పెరిగిన ధరలతో వారి కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



వివిధ జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులు



మాట్లాడుతున్న పశ్చిమ కృష్ణా ఎన్‌జిఒ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్

జీవితాంతం ప్రభుత్వాలకు సేవలందించి జీవిత చివరి దశలో కనీసమైన పెన్షన్ రాక ఇబ్బందులు పడటం చాలా దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఎపిఎస్ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనం వలన ఉద్యోగులకు నష్టం జరుగుతుందని తాము ఆనాడే చెప్పామని, సరైన పెన్షన్ మంజూరు కాక ఉద్యోగులు పడుతున్న బాధలను పరిశీలిస్తే విలీనం అనేది నష్టం జరిగిందని రుజువైందని అన్నారు. కార్పొరేట్లకు, బడాబాబులకు అనేక రూపాల్లో భారీ మొత్తంలో రాయితీలు ప్రకటించే ఈ ప్రభుత్వాలు రిటైర్డ్ అయిన ఉద్యోగులను పూర్తిగా విస్మరిస్తుండటం అత్యంత బాధాకరమని అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె గంగాధరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెడుతూ మాట్లాడారు. సూపర్ లగ్జరీలో ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయీస్ భర్త లేదా భార్యకు ఫ్రీ ట్రావెలింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. ఐడెంటిటీ కార్డును లైఫ్ కార్డుగా డిజిటల్ చేసి ఇవ్వాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న వందలాది పిఎఫ్ కేసులు వెంటనే పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర పెన్షన్ విధానాన్ని రూపొందించి ప్రతి ఎంప్లాయి కనీసం రూ.పది వేలు ఇవ్వాలని కోరారు. మెడికల్ స్కీమ్‌లో చేరని వారికి ఇఎస్ఐ ద్వారా వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. 2013, 2017 పే స్కేల్‌ననుసరించి నిజ వేతనాలను సర్టిపై చేసి, హైయ్యర్ పెన్షన్ ఫారాలను బర్కత్‌పురా పిఎఫ్ ఆఫీసుకు పంపాలనీ కోరారు. ముందుగా అతిధులను అసోసియేషన్ నాయకులు బిడిఆర్ రెడ్డి ఆహ్వానించి, స్వాగతం పలకగా పి.మురహరి ముగింపు పలికారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి విపి నరసింహారెడ్డి, ట్రెజరర్ ఎస్.సుబ్రహ్మణ్యం, నాయకులు తులసీరామ్, పి వాసుదేవరావు, కె కోటేశ్వరరావు, సత్యవతి, సుగుణమ్మ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ పాల్స్ కథెడ్రల్‌లో ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

క్రీస్తు మార్గమే మానవునికి రక్షణ మార్గమని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. ఈస్టర్ పర్వదినం సందర్భంగా ఆదివారం బెంజిసర్కిల్ సమీపంలోని సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చి నందు ఈస్టర్ వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమంలో మోన్సిగ్నోర్ పాల్స్ కథెడ్రల్ విచారణ కర్తలు, ఫాదర్ మువ్వల ప్రసాద్, బిషప్ రాజారావు కొవ్వొత్తిని వెలిగించి కన్నుల పండుగగా వేడుకలను ప్రారంభించారు. ఈసందర్భంగా బిషప్ రాజారావు మాట్లాడుతూ పాపులమైన మన రక్షణార్థమే క్రీస్తు సిలువ ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఈస్టర్ అంటే క్రీస్తు మరణంను జయించారని అర్థమని తెలిపారు. క్రీస్తు నందు విశ్వాసం ఉంచటం ద్వారా మానవుడు నిరంతరం జీవించగలడని అన్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పూజాపీఠంపై బిషప్ జోసఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, ఫాదర్ వినోద్, ఫాదర్ కిషోర్ తదితర గురువులు ఈస్టర్ సమిష్టి దివ్య పూజాబలి సమర్పించారు. అనంతరం కతోలిక విశ్వాసులకు పవిత్ర దివ్యసత్రప్రసాదాన్ని బిషప్, గురువులు అందచేశారు. ఈసందర్భంగా ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో మారిస్ స్టెల్లా, నిర్మలా చర్చి సిస్టర్స్, చర్చి ప్రతినిధులు, బండి రామారావు, పి.ఆర్.మోహనరావు, రోశయ్య, విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మధురకవి రచనలను ప్రభుత్వమే వెలుగులోకి తేవాలి

ప్రజాశక్తి-తెనాలి: సాహితీ ప్రపంచంలో నూతన ఒరవడి సృష్టించిన మధురకవి నూతక్కి అబ్రహాం చిరస్మరణీయులని సినీ నటులు జీవా పేర్కొన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం రూరల్ గ్రామం కొలకలూరులోని అబ్రహం సమాధి వద్ద ఆయన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జీవా మాట్లాడుతూ అబ్రహాం రచనలలో మత్కుణం, పాపక్షమ ఆయనకు ఎంతో గుర్తింపునిచ్చాయన్నారు. అయితే సాహిత్యంలో ఎంతో పట్టున్న అబ్రహం



నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సాహితీ వారసుడిగా ఎంతో ప్రాచుర్యం పొందారని చెప్పారు. ఆయన రచనలు ఎన్నో మరుగునపడి ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపించి వాటిని వెలుగులోకి తేవాలని కోరారు . ఆయన వెంట పాప క్షమ నాటక గాయకులు పులి పుష్పరాజ్, సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్



బందరులో ప్రార్థనల్లో పాల్గొన్న పేర్ని కిట్టు



గుడివాడలో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము



పమిడిముక్కలలో...

ప్రజాశక్తి-గుడివాడ : క్రీస్తు పునరుద్ధాన పండుగను ఆదివారం గుడివాడ పట్టణంలో అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని అన్ని చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ చర్చి (ఆర్‌సిఎం), గుడ్‌మెన్‌పేట విచారణ అవిలాపురి తేరేజమ్మ చర్చి, గుడివాడ-2లో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రాత్రి నుండి ప్రార్ధనలు నిర్వహించి దివ్య పూజా బలిని సమర్పించారు. ఈ సందర్భంగా కొనగాని మరియన్న, తోట సునీల్‌లు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. విచారణకర్తలు ఫాదర్ గుజ్జుల మైఖేల్, ఫాదర్ మండపాటి లూయిస్‌రాజులు, సహాయగురువులు జాన్‌హరిష్‌లు భక్తులకు క్రీస్తు పునరుద్ధానం గురించి వివరించారు. అదే విధంగా సి.ఎస్.ఐ. రక్షణ సైన్యం, ఫుల్‌గాస్పెల్ చర్చి తదితర దేవాలయాలలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు.

ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన వెనిగండ్ల, కొడాలిలు

క్రీస్తు పునరుద్ధారణ పండుగను పురస్కరించుకుని పట్టణంలో ఆదివారం జరిగిన ప్రార్ధనలలో టిడిపి అభ్యర్ధి వెనిగండ్ల రాము, వైసీపీ అభ్యర్థి మాజీ మంత్రి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)లు పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ మండలంలో వివిధ ప్రాంతాలలో ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని కోటగిరి లంకలో గల ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ గో ట్రు సురేష్ మెర్లో ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలత సీతాలంక వద్ద ఉన్న సిలువ గహ వద్ద పాదారులు సురేష్ ఫాదర్ సువర్ణ రాజులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి పాస్కా క్యాండిల్ వెలిగించారు. ఈ సందర్భంగా విచారణ గురువులు సురేష్ మెర్లో క్రీస్తు రాజు ఈస్టర్ సందేశాన్ని అందించారు. కాగా రెండో వార్డ్ లోని బేతేలు ప్రార్ధన మందిరంలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొన్నారు. పాస్టర్ పాల్ మేయర్ ప్రత్యేక ప్రార్ధనలు చేసి రమేష్ బాబు ఆశీస్సులు అందజేశారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ఈస్టర్ వేడుకల సందర్భంగా ఆదివారం గన్నవరం గ్రామంలోని బైబిల్ సహవాస ప్రార్ధన మందిరంలో పాస్టర్ దానియేలు ఆధ్యర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గన్నవరం నియోజకవర్గ టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చుల బోసు, జాస్తి శ్రీధర్ , జూపల్లి సురేష్ , మద్దినేని వెంకటేశ్వరరావు , ఆరుమళ్ల క్రిష్ణారెడ్డి , చీమలదండు శివ రామకష్ణ , మేడేపల్లి రమ, తంగిడాల శ్రీనివాస్ రావు , యల్ల రఘు, బోడపాటి రవిపాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎలమర్రు, వెంట్రుప్రగడ, దోసపాడు, భూషణగోళ్ళ, వానపాముల, పెదపారుపూడి రక్షణ సైన్యం దేవాలయంలో మేజర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం సమాధి తోటలోకి వెళ్లి సమాధి తోట వద్ద ప్రార్ధనలు నిర్వహించారు. మేజర్ లోర్డికుమారి, సంఘ పెద్దలు దగాని జోసఫ్, గూడపాటి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** యేసుక్రీస్తు పునరుజ్జీవనానికి గుర్తుగా ఈస్టర్ పండుగను క్రైస్తవ సోదరులు క్రైస్తవ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి వరకు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఆర్ సి ఎం చర్చిలో ఫాదర్ మాథ్యూ నిరాకర్ ప్రత్యేక ప్రార్ధన నిర్వహించగా ఆదివారం మండలంలోని ప్రతి గ్రామంలో గల క్రైస్తవ దేవాలయాల్లో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు.**ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** క్రీస్తు మన పాపముల కొరకు మతి నొందెనని తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కష్ణమూర్తి తెలిపారు. ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా మచిలీపట్నం మరియు మండలంలోని పలు క్రైస్తవ దేవాలయాలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో ఇరువురూ పాల్గొన్నారు. సాటి మనిషి కోసం యేసుక్రీస్తు అనుసరించిన త్యాగనిరతి, శత్రువునైనా ప్రేమించాలన్న ఆదర్శాలు అనుసరణీయమని అన్నారు. అలాగే ఈస్టర్ పండుగ సందర్భంగా మచిలీపట్నం లోని స్తానిక ఆనంద్ పేటలో ఆదివారం క్రిష్టియన్ యూత్ వారిచే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిదిగా రెవ. పియల్. బాస్పర్ పాల్గొని మాట్లాడారు. టి సుదీర్ దత్. మెన్యూల్ జాన్, బిందు. శ్రీకాంత్, రవీంద్ర, ఓరల్ రాబర్ట్స్, ప్రకాష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ఏసుక్రీస్తు సమాధి నుంచి తిరిగి లేచిన రోజును గుర్తు చేసుకుంటూ మండంలోని మంటాడ, తాడంకి, లంకపల్లి గ్రామాల్లో చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. మేడూరు సిబిసిఎంసి చర్చిలో రాజారత్నం, వీరంకిలాకు చర్చిలో వినోద రావు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహరించారు.

మచిలీపట్నంకు ఎన్నో ప్రాజెక్టులు తెచ్చా

- వల్లభనేని బాలశౌరి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఒక ఎంపీగా మచిలీ పట్నంకు ఎన్నో ప్రాజెక్ట్‌లు తీసుకొచ్చానని జనసేన ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి కొల్లు రవీంద్రను, నారాయణరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాలశౌరికి వారిరువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలశౌరి విలేఖర్లతో మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలతో కలిసి మచిలీపట్నం పార్లమెంట్‌లో ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు. బందరు పోర్టు పనులు ప్రారంభమయ్యా యంటే అది తన కృషి ఎంతో ఉందన్నారు. అలాగే మచిలీపట్నం నియోజక వర్గం అభివద్ధికి అనేక నిధులు తీసుకురావడం జరిగిందని కానీ పేర్ని నాని ఆధ్వర్యంలో స్థానిక నాయకత్వం అభివద్ధిని అడ్డుకుందన్నారు. పట్టాభి సీతారామయ్య, పింగళి వెంకయ్య వంటి స్వాతంత్ర సమరయోధులను విస్మరించిన వ్యక్తులు మచిలీపట్నంలో ఉండటం దురదుష్టకరం అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండి రామకష్ణ, జనసేన నాయకులు కొట్టె వెంకట్రావ్, మాదివాడ రాము, రొండి కష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గొల్లనపల్లిలో గ్రావెల్ తవ్వకాలు

పిల్లి గుడ్డిదైతే ఎలుక డాన్స్ వేసిందంట.. అన్నట్టుగా ఉంది మైనింగ్ మాఫియా పరిస్థితి. మైనింగ్ అధికారులు గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుగుతున్న కనీసం పట్టించుకోవడం లేదు. కన్నెత్తి చూడటం లేదు. దీంతో గ్రావెల్ మాఫియా రెచ్చిపోయి రాత్రి పగలు తేడా లేకుండా గ్రావెల్ తరలించకు పోతుంది. గ్రావెల్ లారీల దెబ్బకు రోడ్లన్నీ చింద్రమౌ తున్నాయి. ఇది గన్నవరం మండలం గొల్లనపల్లిలో నెలకొన్న పరిస్థితి.





ప్రజాశక్తి-గన్నవరం : గొల్లనపల్లి పరిది .లో ఉన్న ఆర్ఎస్ నెంబర్ 88 లోని గ్రావెల్ కొండలను లూటీ చేస్తున్నారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. మొన్నటి వరకు తెలుగుదేశంలో చక్రం తిప్పిన వ్యక్తులు ఇప్పుడు రంగు మార్చినట్లుగా ప్రచారం చేసుకుంటూ అడ్డగోలు తవ్వకాలకు శ్రీకారం చుట్టారనే ఆరోపణలు ఉన్నాయి. గ్రావెల్ మాఫియా కీలకంగా ఈ తవ్వకాలు సాగిస్తున్నట్లుగా చెప్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలకు అడ్డే లేకుండా పోతుందని స్థానికులు, విమర్శిస్తున్నారు. పేదలు ఆక్రమించిన కొండగట్టులను కూడా కొనుగోలు చేసి 30 అడుగుల మంచి నలభై అడుగుల లోతున గోతులు పెట్టి గ్రావెల్ తవ్వుతున్నారు. అక్రమ సంపాదనకు అలవాటు వడిన కొంతమంది రాజకీయ నాయకులు, వ్యక్తులకు గ్రావెల్ కాసుల వర్షం కురిపిస్తుందనే వాదన ఉంది. అధికారుల అండదండలతో అక్రమ తవ్వకాలు యదేచ్చగా జరిగిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. అంతకుముందు గ్రామంలోని చెరువులో మట్టిని తినేసి జేబులు నింపుకున్నారని విమర్శలు ఉన్నాయి. మట్టి యధేచ్చగా తరలిపోతుంటే చర్యలు తీసుకునే నాధుడే కరువయ్యాడని అపట్లో విమర్శలు వచ్చాయి. అదేమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే మట్టి దొంగలను సమర్థిస్తూ వారిని వెనకేసుకురావడం జరుగుతోంది. ఇప్పుడు మాఫియా కన్ను క్వారీ పై పడింది. ఇష్టానుసారంగా గ్రావెల్ తరలించుకుపోతున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. క్వారీలో పెడుతున్న పెద్ద పెద్ద గోతుల వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. గోతుల్లోకి నీరు చేరితే ఆ గోతుల్లో పడి మనుషులు మరణిస్తారని, అందువల్ల అధికారులు తవ్వకాలను పరిశీలించాలని చెబుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. రెవెన్యూ అధికారులు మాకేం సంబంధం లేదని తగేసి చెబుతున్నారు.. రబ్బీసును ప్రైవేటు భూముల్లోకి తోలుకొని జేబులు నింపుకుంటున్నారని ఇందులో మాఫి యాగా చలామణి అవుతున్న వ్యక్తుల పాత్ర ఉందని గ్రామస్తులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఓ అధికారి అండదండలతో కొండలు కొట్టేస్తున్నారని చెప్పడం గమనించాలి. శాఖాపరమైన అనుమతులు లేవు. అయినా రెవెన్యూ విఆర్వోలు అటు కేసి కన్నెత్తి చూడడం లేదు. ఎన్నికల కోడ్ వచ్చినా అక్రమ తవ్వకాలు ఆగడం లేదని అంటున్నారు.ఈ అక్రమాల పై చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

మతోన్మాద బిజెపిని ఓడించాలి

ప్రజాశక్తి - మంగళగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని మైలార్ నగర్లో ఇటీవల మృతి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కోడూరు సాంబశివరావు సంస్మరణ సభ నాయకులు చిన్ని సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముందుగా వక్తలు సాంబశివరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముప్పాళ్ల తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రానున్న ఎన్నికల్లో బిజెపి కూటమికి 400 సీట్లు వస్తాయని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ఎదురుగాలి వీస్తుందని 100 సీట్లు రావడం కష్టమేనని అన్నారు. సాంబశివరావు నిరంతరం ప్రజల కోసం పనిచేసిన మహా వ్యక్తిని అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ సాంబశివరావు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు చేసి కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి మరువలేనిది అని అన్నారు. పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో మంగళగిరిలో ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థిని గెలిపించుకోవడానికి వామపక్ష పార్టీల కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఏ ప్రభాకర్, నందం బ్రహ్మేశ్వర రావు, జాన్‌బాబు పాల్గొన్నారు

బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ముసుగు తొలగించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి : కేంద్రంలో ఉప ప్రధాని, రక్షణ శాఖ ఆర్థిక శాఖ, రైల్వే శాఖ, కార్మిక శాఖ లాంటి ఎన్నో పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నెతెచ్చిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ముసుగులు వేయడం దారుణమని దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కట్టపోగు ఉదయ భాస్కర్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ అన్నారు. భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తులు పెంచేందుకు ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్‌ను నియమించి ఆయన సిఫార్సులను అమలు చేసి హరిత విప్లవం తీసుకువచ్చి అధిక దిగుబడులను సాధించడమే కాకుండా మిగులు ధాన్యాలను భారతదేశానికి అందించిన బాబు జగజ్జీవరావుకే ఆ ఘనత దక్కుతుందని అన్నారు. జాతీయ స్థాయిలో అన్ని వర్గాల ప్రజల మన్నలను పొందిన జాతీయ, మానవతవాది బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 5 న స్మరించుకోవడానికి ఆయన విగ్రహాలకు వేసిన ముసుగులను తొలగించే అంశంపై ఒక్క సారి పునఃపరిశీలన చేయాలని ఎన్నికల కమిషనర్ కు విన్నవించారు.

ఆరోగ్య హక్కు చట్టం హామీని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలి

ప్రజాశక్తి - మంగళగిరి : అత్యవసర సమయంలో డబ్బులు లేకుండా వైద్యం చేయాలంటే తప్పనిసరిగా ఆరోగ్య హక్కు చట్టం అమలు కావాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్ అన్నారు. దీనికి సంబంధించి ప్రచార పత్రాన్ని ఆయన ఆదివారం మంగళగిరి పట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ే సాయి ప్రసాద్ మాట్లాడుతూ, బడ్జెట్‌లో కేవలం 1.75శాతం మాత్రమే వైద్య రంగానికి కేటాయిస్తున్నారని, నిధులు పెంచాలని ప్రజారోగ్య వేదిక తరపున గతం నుంచి డిమాండ్ చేస్తూ వస్తున్నామని అన్నారు. ఆరోగ్య హక్కు చట్టం అమలు చేస్తామని హామీ ఇస్తూ ఆయా రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య హక్కు చట్టం అమలు చేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అదే విధంగా రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయాలన్నారు. ప్రధానంగా రాజధాని నియోజకవర్గం లోని మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోందని విమర్శించారు. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరిందని విజయవాడ గుంటూరు నగరాల మధ్యన మంగళగిరి కీలకంగా ఉందని అన్నారు.



మాట్లాడుతున్న ఇఒ కెఎస్ రామారావు

ఆలయ అధికారులతో ఇఒ సమావేశం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలోని వివిధ విభాగాల అధికారులతో దుర్గగుడి ఇఒ సమావేశం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహనాధికారి కె.ఎస్.రామరావు ఆదివారం మహామండపం 4వ అంతస్తులోని కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, పలు అంశాలపై సమీక్షించారు. ఇందులో భాగంగా సంబంధిత విభాగపు అంశాల నిర్వహణ, మెరుగుపరచుట, బడ్జెట్ అంశాలపై సమీక్ష, గత సమావేశంలో నిర్వహించిన అంశాలపై సమీక్ష, పార్కింగ్ మెరుగుపరచుట, ప్రసాదం, కౌంటర్ల నిర్వహణ మెరుగుపరచుట, డిజిటలైజేషన్, శానిటేషన్ అభివృద్ధి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ మెరుగుదల తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు కెవిఎస్.కోటేశ్వరరావు, లింగం రమాదేవి, ఇంజినీరింగ్ సిబ్బంది, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



నేత్ర వైద్య శిబిరం

విజయవాడ : వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కేదారేశ్వరపేటలోని అమ్మఒడి (ఫ్యూచర్‌పాత్) సూ కల్‌లో ఆదివారం నేత్ర మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆయాన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 182 మంది పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి గౌరవ అధ్యక్షులు వావిలాల రజనీకాంత శర్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చీఫ్ డాక్టర్ బషీర్ అహ్మద్ మయూఖ్, ఆప్టోమెట్రిస్టులు మణికుమార్, సౌజిత్ లాం చిట్టిబాబు, అక్బర్ సయ్యద్ మోనా, నశీర్, ఆమని పాల్గొన్నారు. అధునాత వైద్య పరికరాల ద్వారా అన్ని దృష్టి దోషాలపై పరీక్షలు నిర్వహించారు. అనంతరం రజనీకాంత శర్మను బషీర్ అహ్మద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ జిల్లా గవర్నర్ కొత్త గణేష్, రీజనరల్ చైర్మన్ మునగాల రమణ కుమార్, నేరెళ్ల సుబ్బారావు (అధ్యక్షులు), కార్యదర్శి మోటమర్రి గోపాలకృష్ణ, కపిలవాయి బదరీనారాయణ, కందుకూరి వెంకటేష్, తదితరులు వైద్య సేవలు అందించారు.

డివైడర్ తొలగింపు పనుల పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో ఆదివారం నాడు మాజీ ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య, పట్టణ టిడిపి కౌన్సిలర్లు నాయకులు, రామన్నపేట రోడ్డు భారత టాకీస్ రోడ్డు వద్ద తొలగించిన డివైడర్ నిర్మాణాలను పరిశీలించారు. ఎన్డీయే కూటమి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నాలుగు రోడ్ల కూడలి వద్ద సర్కిల్ ఉండాలని డివైడర్ నిర్మాణం సరైన నిర్ణయం కాదని తొలినాళ్లలోనే అధికార పార్టీ నేతలకు తెలియజేశామని అన్నారు. ఈ డివైడర్ నిర్మాణంతో ప్రయాణికులు, వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురైన మాట వాస్తమన్నారు. సమస్య పోరాటానికి ఆనాడు ప్రజల పక్షాన నిలబడి మేము ప్రశ్నించామన్నారు.

భారాలు మోపే విధానాలను వ్యతిరేకించండి

'మార్పుకోసం సిపిఎం పాదయాత్ర'లో బాబూరావు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్ నగర్ : సిపిఎం దృష్టికి ప్రజలు పలు సమస్యలు తీసుకువస్తున్నారని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. సెంట్రల్ సిటీ సింగ్‌నగర్ పాయకాపురం కాలనీలలో రాధానగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. బాబూరావు మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ రాధానగర్ ప్రజాశక్తి నగర్లో మార్పు కోసం సిపిఎం పాదయాత్ర ఇంటింటి ప్రచారం కొనసాగింది. విజయవాడను మారుద్దాం అనే నినాదంతో యాత్ర కొనసాగింది. సింగ్‌నగర్ పాయకాపురం కాలనీలో సిపిఎం కార్పొరేటర్ ఉండగా పట్టాలిచ్చిన విషయం మరిచిపోమని సిపిఎంకె ఓట్లు వేస్తామని ప్రజలు ముక్తకంఠంతో మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. తాగునీరు దోమల సమస్యలతో సతమతమవుతున్నామని పాలకులకు బుద్ధి చెబుతామని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ధరలు పన్నుల భారాలపై తమ ఆవేదనను వ్యక్తపరిచారు. టిడిపి, బిజెపి, వైసిపి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో పూర్తిగా విఫలమయ్యాయని బాబూరావు అన్నారు. ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్, ఖాళీ పోస్టుల భర్తీ, 100 రోజుల్లో ధరలు అదుపు చేస్తామని, రేషన్ డిపోల ద్వారా అన్ని రకాల నిత్యావసర వస్తువుల పంపిణీ చేస్తామని, పట్టాలు తదితర హామీలు బిజెపి, వైసిపి ప్రభుత్వాలు తుంగలో తొక్కాయని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను సైతం లబ్ధిదారులకు అందించడంలో వైసిపి, టిడిపిలు విఫలమయ్యాయని విమర్శించారు. పేదలకు ఇల్లు ఇస్తామని బిజెపి, వైసిపి, టిడిపి నమ్మించి మోసం చేశారని దుయ్యబట్టారు. పలు ప్రాంతాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలకు పట్టాలు రిజిస్ట్రేషన్లు చేయకుండా పాలకులు దగా చేశారన్నారు. నగరపాలక సంస్థలు ఇంటి పన్నులు, నీటి ఛార్జీలు, డ్రైనేజీ ఛార్జీలు, తగ్గిస్తామని మాట ఇచ్చి అడ్డూ అదుపు లేకుండా పెంచేశారన్నారు. అదనంగా చెత్తపన్ను భారం మోపారన్నారు. నగరంలో ఫ్లైఓవర్లు అండర్ బ్రిడ్జిల నిర్మాణంపై ఇచ్చిన మాట తప్పారని తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రైనేజీ, కాలువలు, కళ్యాణ మండపాలు, స్కూల్ భవనాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలపైన మాట తప్పారన్నారు. బిజెపి, టిడిపి, వైసిపిలు అవినీతిపరులతో, ఫిరాయింపుదారులతో కిక్కిరిసిపోయాయని విమర్శించారు. పదవుల కోసం రాజకీయాలుగా మార్చేశారన్నారు. ఎవరు ఏ పార్టీలో ఎప్పుడు ఉంటారో తెలియని అగమ్యగోచర పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. పచ్చి అవినీతిపరులుగా పరస్పరం విమర్శలు చేసుకొని మళ్లీ అదే పార్టీలో చేరి పొగడ్తలు కురిపించడం సిగ్గుచేటన్నారు. ఈ ఫిరాయింపు రాజకీయాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో ఈ పార్టీలకు ఓటు వేస్తే వథా అనే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. శాసనసభను పరస్పరం బూతులు తిట్టుకునే వేదికల్లా మార్చేశారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశావరని, వ్యక్తిగత దూషణలకు నిలయంగా మార్చేశారని అన్నారు. ఈ స్థితిలో ప్రజాసేవకు అంకితమై ప్రజా ఎజెండాతో ముందుకు సాగుతున్న సిపిఎంకు, కమ్యూనిస్టులకు శాసనసభలో ప్రాతినిధ్యం ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని, అందుకే పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు విజయవాడ సెంట్రల్‌లో సిపిఎంను గెలిపించాలని పిలుపునిచ్చారు. గుడ్డిగా పార్టీలను కాకుండా పోటీ చేస్తున్న అభ్యర్థుల నేర చరిత్రను, అవినీతి కుంభకోణాలను గమనించాలని తెలిపారు. ఓటుతో అవినీతిపరుల అడ్డగోలు చర్యలకు ఆమోదముద్ర ఇవ్వకుండా తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.రమణరావు, కె.దుర్గారావు, జి.ఝాన్సీ, పి.వెంకట్ రెడ్డి, కె.అప్పారావు, సావిత్రి, రమేష్, నాగేశ్వరరావు, పీర్ సాహెబ్, పి.సాంబిరెడ్డి పాల్గొన్నారు.



బాబూరావుకు సమస్యలు వివరిస్తున్న స్థానిక మహిళలు

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంలో ఏసుక్రీస్తు పునరుత్థానపు సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ క్రైస్తవులు ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఉన్న క్రైస్తవ యాత్రికులు ఆదివారం తెల్లవారుజామునుండే మల్లెపూలతో అలంకరించిన చర్చిల్లో చేరి ఏసుక్రీస్తు మరణాన్ని జయించి సమాధిలో నుంచి లేచాడనే ఆనంద గీతాలు పాడుతూ ఉత్సాహంగా ఈ వేడుకలను కొనసాగించారు. మండల కేంద్రంలో గల సిఎస్ఐ క్రైస్ట్ చర్చిలో రెవరెండ్ జి.విశ్వనాథ్ దైవ సందేశం అందించారు. ఏసుక్రీస్తు మృతి చెంది మూడో దినమున సమాధిలో నుండి తిరిగి లేచాడని, ఇది ఒక గొప్ప పరిణామం అని క్రీస్తునందున్న వారికి ఏ శిక్షా విధి లేదని అన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

మైలవరం : ఈస్టర్ సందర్భంగా మెట్రోపాలిటన్ మిషన్ చర్చ్ వెల్వడం గిఫ్స్ గాస్పల్ టీం వారి ఆధ్వర్యంలో ఆదివారం మైలవరంలోని పలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవ.మనష్షే, ఎడ్వర్డ్ రత్నాకర్, యాత్రికులు, సహాయకులు పాల్గొన్నారు.

ఫిలదెల్ఫియా ఎజి చర్చిలో నాని, ఆసిఫ్ ప్రార్థనలు

భవానీపురం : ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, సితార సెంటర్, ఫిలదెల్ఫియా ఏ.జి చర్చిని విజయవాడ పార్లమెంట్ వైసిపి అభ్యర్థి, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), పశ్చిమ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి షేక్ ఆసిఫ్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆదివారం సందర్శించి, క్రైస్తవ సోదరులతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. చర్చ్ పాస్టర్ బ్రదర్ చాల్స్ పి.జాకబ్ సాదరంగా ఆహ్వానించి, ఆశీస్సులు అందించారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు ఎంపి కేశినేని నాని, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ శుభాకాంక్షలు తెలిపి, తన బాల్యం నుండి విద్యాభ్యాసం వరకు క్రైస్తవ మిషనరీలతోనే జరిగిందని, ఇంతటి సేవా దైవ గుణం క్రైస్తవ్యంతోనే అలవడిందని, మానవాళి సుఖశాంతులతో జీవించడానికి క్రీస్తుబోధనలు దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపిఐడిసి చైర్మన్ బండి పుణ్యశీల, కార్పొరేటర్ ఎండీ ఇర్ఫాన్, వెలగలేటి భార్గవ్ రాయుడు, వెంగళరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** యేసు క్రీస్తు పునారుత్థాన వేడుకను (ఈస్టర్) అత్యంత పవిత్రంగా క్రైస్తవులు జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గల చర్చిల్లో వేకువ జామున నాలుగు గంటలకు ప్రారంభమైన ఆరాధనలో పాస్టర్లు ప్రేమ, అనురాగం, మానవ జాతి పట్ల ఏ విధంగా ఉందో తెలిపారు. తిరువూరు పట్టణంతో పాటు గ్రామాల్లోని అన్ని చర్చిల్లో ఈస్టర్ పండగను ఘనంగా జరుపుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. **వత్సవాయి :** క్రైస్తవులు పవిత్రంగా నిర్వహించే గుడ్‌ఫ్రైడే తర్వాత తర్వాత ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని మక్కపేట, మంగోల్లు, వత్సవాయి, ఖమ్మంపాడు, తదితరు గ్రామాల్లో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ఆర్‌సిఎం సిఎస్ఐ పెంతుకోస్తు, హెబ్రోన్, ఐపిసిసి, ఐపిసి, సెవెంత్ డే తదితర సంఘాల చర్చిల్లో ఘనంగా ఈస్టర్ వేడుకలు ఆదివారం పురస్కరించుకొని చర్చల సమీపంలో భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు పవిత్రంగా భావించే కార్యక్రమం క్రైస్తవ మత విధానాన్ని భక్తితో దావీదు తనయ హోసన్న అని నినాదంతో చర్చలు ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు, సంఘ పెద్దలు యూత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విసన్నపేట మండలం పుట్రేల గ్రామంలో సిఎస్ఐ చర్చిలో ఆదివారం తెల్లవారు జామున క్రీస్తు పునరుత్థాన (ఈస్టర్ పండుగ) ఆరాధనలో కొలికపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కరుణామయుడు, లోక రక్షకుడు, ఏసుక్రీస్తు మానవులు చేస్తూ వచ్చిన పాపానికి పరిహారంగా తన ప్రాణాన్ని అర్పించి సమాధిలో మానవుల పాపములను సమాధి చేసి తిరిగి లేస్తూ వచ్చాడని, అందుకే క్రైస్తవులంతా ఈ రోజు పునరుత్థానం జరుపుకుంటారని కొలికపూడి శ్రీనివాస్ అన్నారు. క్రైస్తవులందరూ సమాజంలో మాదిరితనంగా ఉండాలని అన్నారు. ఈ పునరుత్థానం పండగలో సంఘంతో కలిసి పునరుత్థానం ఆరాధనలో ఆయన పాల్గొన్నారు. **గంపలగూడెం:** ఆదివారం ఘనంగా ఏసుక్రీస్తు పునరుద్ధరణ పండుగ (ఈస్టర్)ను క్రైస్తవులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ గురువులు విశ్వాసులకు బోధిస్తూ లోక సర్వమానవాళి పాప పరిహారమే ఏసుక్రీస్తు సిలువ మరణమని, తెలిపారు. క్రీస్తు సర్వశక్తివంతుడు సర్వ శ్రేష్టుడైనందున మూడవ దినమున (పునరుత్థానము) తిరిగి లేచాడని తెలిపారు. ఆయనే ఈ లోక రక్షకుడని ఉద్ఘాటించారు. మండల వ్యాప్తంగా ఉన్న చర్చీలు క్రైస్తవులతో కిటికీటలాడాయి. **నందిగామ :** నందిగామ డి.వి.ఆర్.కాలనీ 17 వ వార్డులో ఆదివారం గ్రేస్ ఫెలోషిప్ కపా ప్రార్థన మందిరంలో "ఈస్టర్ పండుగ" వేడుకలు నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ హనోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



భవానీపురంలో చర్చిలో మాట్లాడుతున్న ఎంపి నాని



గంపలగూడెంలో వేడుకల్లో క్రైస్తవులు



మైలవరంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మెట్రో పాలిటన్ మిషన్ చర్చ్ వెల్వడం గిఫ్స్ గాస్పల్ టీం సభ్యులు